జై శ్రీమన్నారాయణ!

# గీతాజ్యోతి-తెలుగు గీతలు
## (41-48 శ్లోకాలు)

తెలుగు పద్యాలు(తేటగీతలు) రాసినది:
కీ. శే. శ్రీమాన్ అద్దంకి శ్రీరంగాచార్యులు

---

### 16.24 (41)

మంచి, చెడులను చెప్పడంలో వేదాన్ని మించింది లేదు-
విశ్వాసంతో ఆచరించు.

తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్య వ్యవస్థితౌ |
జ్ఞాత్వా శాస్త్ర విధానోక్తం కర్మ కర్తు మిహార్హసి ||

ఎట్టి పనులు జేయదగునొ ఎట్టి పనుల
చేయ గూడదొ, వానిని జెప్పగలవు
శాస్త్రములు నీకు, వానిని శ్రద్ధతోడ
తెలిసికొనుచు పనుల జేయు తీరు తెలసి
మనుజలందున బుద్ధిగ మసలు కొనుము!

---

### 17.8 (42)

సాత్త్వికాహారం తీసుకో- నీలో సత్వం పెంచుకో.

ఆయు స్సత్త్వ బలారోగ్య సుఖ ప్రీతి వివర్ధనాః |
రస్యా స్స్నిగ్ధా స్థిరా హృద్యా ఆహారాః సాత్త్విక ప్రియాః ||

ఆయురారోగ్య బుద్ధుల నంద జేయు
రుచుల నోరూర జేయుచు శుచిగనుండి
మధురముగ పుష్టినొసగుచు కుదురు నిచ్చు
చక్కగా మెత్తగానుండి చొక్కజేయు
వాని మీద సాత్త్వికులకు వాంఛలుండు.

---

17.28 (43)
శ్రద్ధ కలిగి శాస్త్రం చెప్పినట్లు ఆచరించు-
నీవు కోరిన ఫలితం లభించు.

అశ్రద్ధయా హుతం దత్తం తప స్తప్తం కృతం చ యత్ |
అసది త్యుచ్యతే పార్థ ! న చ తత్ప్రేత్య నో ఇహ ||

యజ్ఞ దాన తపః కర్మలందుగాని
మరియు నే పనులందున మనసులేక
చేయ పనుల నసత్తని చెప్పుచుంద్రు
ఇహము పరమును లేవు పేయేల దాన.

---

18.30 (44)
సాత్విక బుద్ధి పెంపొందించుకో-
కర్మబంధాల్ని తొలగించుకో.

ప్రవృత్తిం చ నివృత్తిం చ కార్యా కార్యే భయా భయే |
బంధం మోక్షం చ యా వేత్తి బుద్ధి స్సా పార్థ సాత్వికీ ||

ఇహపర ఫలసాధనములు నెన్నగలిగి
చేయరాని దిదియనియు జేయదగిన
దిది యనియు తెలియ గలుగు నేదిభయము
నేది యభయమొ మరి మోక్ష మేదియగునొ
తెలుపు బుద్ధి సాత్వికమని తెలియనగును.

---

18.46 ( 45)
నీ బాధ్యతలనే వాని సేవగా నిర్వర్తించు-
తప్పక సిద్ధిలభించును.

యతః ప్రవృత్తి ర్భుతానాం యేన సర్వ మిదం తతమ్ |
స్వకర్మణా త మభర్చ్య సిద్ధిం పిందతి మానవః ||

సర్వ సృష్టియు నెందున సంజనితము

విశ్వమెల్ల యే తత్త్వము విస్తరించు
అట్టి దానిని భజియించి యాత్మలోన
తన విధిని నెరప తుదిని తరియునతడు.

18.62 (46)
చరణ సన్నిధిలో శరణనుటే ఉపాయము-
చేకూరును శాశ్వతానందనిలయము.

తమేవ శరణం గచ్ఛ సర్వభావేన భారత! |
తత్ప్రసాదాత్పరాం శాంతిం స్థానం ప్రాప్స్యసి శాశ్వతమ్ ||

భావమంతయు నొప్పంగ భక్తి మెరసి
చరణములనంటి యాతని శరణువేడ
కరుణ గురిపించి దయతోడ గాచునిన్ను
పరమపురుషుడు సమకూర్చు పరమశాంతి
ప్రాప్తమగు నీకు సుస్థిర పరమపదము.

18.66 ( 47)
విశ్వసించి నన్నే ఆశ్రయించు, దుఃఖించకు-
చరమోపాయం నేనౌతా.

సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ |
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః ||

సకల ధర్మములను వీడి శరణువేడి
ఫలముల మదర్పణము జేసి భక్తితోడ
నన్ను మాత్రము శరణుగ నమ్ముకొనుము!
ఎట్టి పాపములను నిన్ను ముట్టకుండ
నీ ప్రపత్తికిన్ మెచ్చినే నీకు నిత్తు
మోక్షసామ్రాజ్యపదమును ముదముతోద
శోకమును వీడి నీవిక సుఖముగనుమ.

18.78( 48)
శ్రీకృష్ణుని అండలో ధర్మమనే ధనుస్సును పట్టి నిలిస్తే-
జీవన సమరంలో విజయం తధ్యం.

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః |
తత్ర శ్రీ ర్విజయో భూతిః ధ్రువా నీతి ర్మతి ర్మమ ||

ఎచట యోగేశ్వరుడు కృష్ణు డీశ్వరుండు
అర్జునుడు ధనుర్ధరుడును అలరుచుంద్రు
సిరియు విజయ విభూతులు చెలువు మీద
నీతి నిలిచి యుండు నచట నిక్కువముగ!.

గీతాజ్యోతి శ్లోకమాలిక (48 శ్లోకాలూ) సమాప్తం
ఓం సర్వం శ్రీకృష్ణార్పణ మస్తు!
30వ సెప్టెంబర్ 2005